:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 01.12.2022 ::

:: గానం : శ్రీ గురజాడ మధుసూదన రావు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము । నెడయకవయ్య కోనేటి రాయడా ॥
పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము । నెడయకవయ్య కోనేటి రాయడా ॥
॥ పొడగంటి ॥

**02.** చరణం : కోరిమమ్ము నేలినట్టి కులదైవమా, చాల । నేరిచి పెద్దలిచ్చిన నిధానమా ।
గారవించి దప్పి దీర్చు కాలమేఘమా, మాకు । చేరువ చిత్తములోని శ్రీనివాసుడా ॥
॥ పొడగంటి ॥

**03.** చరణం : భావింప కైవసమైన పారిజాతమా, మమ్ము । చేవదేర గాచినట్టి చింతామణీ ।
కావించి కోరికలిచ్చే కామధేనువా, మమ్ము । తావై రక్షించేటి ధరణీధరా ॥
॥ పొడగంటి ॥

**04.** చరణం : చెడనీక బ్రతికించే సిద్ధ మంత్రమా, రోగా । లడచి రక్షించే దివ్యౌషధమా ।
బడిబాయక తిరిగే ప్రాణబంధుడా, మమ్ము । గడియించినట్టి శ్రీ వేంకటనాథుడా ॥
॥ పొడగంటి ॥

\- - -


:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 01.12.2022 ::

:: గానం : శ్రీ గురజాడ మధుసూదన రావు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము । నెడయకవయ్య కోనేటి రాయడా ॥
పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము । నెడయకవయ్య కోనేటి రాయడా ॥
॥ పొడగంటి ॥

**02.** చరణం : కోరిమమ్ము నేలినట్టి కులదైవమా, చాల । నేరిచి పెద్దలిచ్చిన నిధానమా ।
గారవించి దప్పి దీర్చు కాలమేఘమా, మాకు । చేరువ చిత్తములోని శ్రీనివాసుడా ॥
॥ పొడగంటి ॥

**03.** చరణం : భావింప కైవసమైన పారిజాతమా, మమ్ము । చేవదేర గాచినట్టి చింతామణీ ।
కావించి కోరికలిచ్చే కామధేనువా, మమ్ము । తావై రక్షించేటి ధరణీధరా ॥
॥ పొడగంటి ॥

**04.** చరణం : చెడనీక బ్రతికించే సిద్ధ మంత్రమా, రోగా । లడచి రక్షించే దివ్యౌషధమా ।
బడిబాయక తిరిగే ప్రాణబంధుడా, మమ్ము । గడియించినట్టి శ్రీ వేంకటనాథుడా ॥
॥ పొడగంటి ॥

\- - -